ప్రత్యేకంగా మాకు ఫోన్ చేయాల్సిందే కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి వెల్లడి

మేము అందరి శాసనసభ్యులు ఆఫీసులకు ఇన్విటేషన్ పంపించాము జడ్పీ సీఈవో

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త నెల్లూరు నూతన జడ్పీ కార్యాలయంలో ఎంపీ వేమిరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశనికి మాకు ప్రత్యేకంగా పిలుపు లేదని కావాలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సభ ముఖంగా తెలియజేశారు. ఇప్పటికి రెండు సార్లు పోస్ట్ పోన్ అయినా ఈ సమావేశం 21న జిల్లా కేంద్రంగా జెడ్పి కార్యాలయంలో నిర్వహించారు కానీ జడ్పీ సీఈఓ ప్రత్యేకంగా కు పిలవలేదని ఆయన పేర్కొన్నారు. సీఈఓ ప్రత్యేకంగా అందరికీ ఫోన్లు చేసి శాసనసభ్యులు అందుబాటులో లేకపోతే వాళ్ళ పి ఏ లకు ఫోన్లు చేసి మరి ఈ విషయంపై సీఈవో విద్యారమ తెలియజేశారు. అందరికీ ఇన్విటేషన్ ప్రత్యేకంగా శాసనసభ్యుల ఆఫీసులకు పంపించిన ఉన్న కావ్య మాత్రం మాకు ప్రతేకంగా మాకు ఫోన్లు ,చేయాల్సిందే అని కావ్య పేర్కొన్నారు.

పీఎండీ డే కరపత్ర ఆవిష్కరణ

నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం నారాయణ డెంటల్ కళాశాలలోని ఏజీఎం ఛాంబర్ లో శనివారం పీఎంపీడే కరపత్రాన్ని డెంటల్ కళాశాల ఏజీఎం భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు గ్రామాల్లో పట్టణాల్లో, మారుమూల ప్రాంతాల్లో సేవలందిస్తున్న పీఎంపీల పండుగ రోజు పీఎంపీడే జరుపుకుంటున్నారన్నారు. భారతదేశంలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న అసోసియేషన్లలో 62 సంవత్సరాలు సుదీర్ఘంగా అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లో ప్రధానమైందని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క పీఎంపీ కలిసి రావాలని ఏజీఎం భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పీఎంపీ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు నగర కమీషనర్ మల్లవరపు సూర్య తేజ, విశిష్ట అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, ఆత్మీయ అతిథిగా నారాయణ మెడికల్ గ్రూప్స్ ఏజీఎం చౌకచర్ల భాస్కర్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ తెనాలి రవికుమార్, డాక్టర్ పాలుబోయిన అశ్విన్ కుమార్, డాక్టర్ బీరం రాజేందర్‌రెడ్డి, గౌరవ అతిథులుగా డాక్టర్ మాదాల వెంకట తరుణ్, డాక్టర్ చెంగల్వ ప్రేమ దీప్, డాక్టర్ శనిగవరపు శ్వేత, డాక్టర్ ఆలం వైష్ణవి, డాక్టర్ పసుపులేటి పసుమతి, డాక్టర్ దాడి అజయ్ కుమార్, అతిథులుగా అనుముల జయప్రకాష్, పుత్తూరు రమాదేవి, షేక్ సత్తార్, షేక్ రసూల్ తదితరులు విచ్చేస్తున్నారని ప్రతి ఒక్కరికి అందుబాటులో ప్రాథమిక వైద్యం అందిస్తున్న పీఎంపీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, చిట్టూరు వీరయ్య పాల్గొన్నారు.

న్యూరాలజి సమస్యలపై అంతర్జాతీయ అవగాహన సదస్సు

నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం అపోలో స్పెషాలిటీ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజి విభాగాధిపతి డాక్టర్ బిందు మీనన్‌ఫౌండేషన్, అపోలో ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నగరంలోని హోటల్ మినర్వాగ్రాండ్‌లో పెరల్స్ ఇన్ క్లినిక్ న్యూరాలజి అనే అంశంపై 10వ అంతర్జాతీయ అవగాహన సదస్సు జరిగింది. జ్యోతి ప్రజ్వలన అనంతరం న్యూరాలజిలో నూతన ఆవిష్కరణలు, ఆధునిక వైద్య విధానాలపై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు మీనన్ మాట్లాడుతూ రోగుల ఆరోగ్యం, సంరక్షణకు మరింత మెరుగుపరచడానికి ప్రతి ఏటా సదస్సులు నిర్వహించి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు. క్లిష్టతరమైన స్ట్రోక్ మేనేజ్‌మెంట్, ఏపీలెప్సీ, న్యూరో డీజెనరేటివ్ డిజార్డర్స్ అంశాలపై ఆధునికంగా వచ్చిన వైద్య విధానాలను వివరించారు. న్యూరో సమస్యలపై అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా స్ట్రోక్ లాంటివి సంభవించినప్పుడు తక్షణమే వైద్యసాయం పొందడం ద్వారా రోగులు వేగంగా కోలుకుంటారన్నారు. తక్కువ ఖర్చుతో రోగికి ఆధునిక వైద్య విధానాలు, నూతన వైద్య పరికరాలను చేరువ చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. కొత్త వైద్య విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ముందుకెళ్తే ఎలాంటి సవాళ్ళనైనా ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. గడిచిన 10 ఏళ్లుగా పెరల్స్ ఇన్ క్లినికల్ న్యూరాలజి అనే అంశంపై క్రమం తప్పకుండా న్యూరాలజి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం న్యూరాలజి వైద్యంలో ఎదురయ్యే పలు సవాళ్లను వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బృందాలుగా ఏర్పడి చర్చించారు. అలాగే పలువురు ఇతర దేశాల నుంచి వచ్చిన డాక్టర్లు పాల్గొని నూతన ఆవిష్కరణలను గురించి వివరించారు. ఈ సదస్సు నిర్వహనను అపోలో హాస్పిటల్స్ సీఈఓ నవీన్ రెడ్డి, నెల్లూరు అపోలో డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, మెడికల్ రీసెర్చిస్ చీఫ్ డాక్టర్ రోహిత్, ఏపీ మెడికల్ కౌన్సిల్ నాయకుడు డాక్టర్ జి.అశోక్ తదితరులు పర్యవేక్షించారు.

అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యమని దానికోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. రూరల్ అభివృద్ధిలో ఎల్లప్పుడూ నా సహకారం అందిస్తానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 24వ డివిజన్లో సుమారు ఐదు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే కొట్టం రెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ స్థానిక కార్పొరేటర్ 6వ శాంతి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో మీలో ఒక్కడిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎప్పుడు మీతోనే ఉంటున్నాడు ఈ చిన్న సమస్య వచ్చిన నేరుగా కోటంరెడ్డి బ్రదర్స్ పరిష్కరిస్తారని ప్రజలు నమ్ముతున్నారని అలాంటి నమ్మకం ప్రతి ఒక్క నాయకుడు పొందాలని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గంలోనే 50 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసేందుకు శ్రీధర్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తి మనకు దొరకడం మన అదృష్టమని తెలిపారు ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం 24వ డివిజన్ దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చెప్పిన మాట మరవకుండా ఈ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గడిచిన ఆరు నెలల సమయంలో ఈ డివిజన్లో కోటి రూపాయలు నిధులు తో అభివృద్ధి పనులు జరిగాయని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఎంపీ వేమిరెడ్డి సహకారంతో మరింత వేగంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన దివి శివరాం

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త ఏపీ మంత్రులు అలగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడుల సహాల మేరకు కందుకూరు అభివృద్ధి మండలి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం శనివారం నెల్లూరులోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కందుకూరు ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో పెట్రోల్ బంకు పెట్టవద్దని కోరారు. రాళ్లపాడు ప్రాజెక్టులో వాటర్ లిఫ్టింగ్ కోసం జెట్ పంప్ మోటార్స్ 50 హార్స్ పవర్ పెట్టమన్నారు. చుక్కల భూములకు 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి యాజమాన్యం హక్కులు కల్పించాలన్నారు. ప్రకాశం కాలనీ అసైన్‌మెంట్ భూములకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కందుకూరు ఆది ఆంధ్ర కాలనీ ఎస్సీ కార్పొరేషన్ భూములకు అమ్ముకునే హక్కులు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పొడపాటి శ్రీనివాసులు, తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

73వసారి రక్తదానం చేసిన వైసిపినేత గంధం

కావలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త వైసిపి జిల్లాకార్యదర్శి, రెడ్‌క్రాస్ బాధ్యుడు మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనే యులు తన జన్మదినాన్ని, జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పుం స్కరించుకుని కావలి రెడ్‌క్రాస్ భవనంలో శనివారం 73వ సారి రక్తదానం చేశారు. గంధం ప్రస న్నాంజనేయులు అందరి ప్రశం శలు అందుకున్నారు.

ప్రతి పథకాన్ని గ్రామాలకు చేరువ చెయండి - ఎంపీ వేమిరెడ్డి

దిశ సమావేశాలతో జిల్లా అభివృద్ధికి ప్రణాళిక పార్లమెంటు సభ్యుడిగా జిల్లా ప్రజలకు న్యాయం చేయడం నా బాధ్యత

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయండి

పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అధికార యంత్రాంగం మనసుపెట్టి పనిచేయాలని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జడ్పీ ఛైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగ్గుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలు అందరికీ అందాలనే అత్యున్నత లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ దిశ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పార్లమెంటు సభ్యుడిగా ప్రజలకు న్యాయం చేయడం తన బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేసుకోవడమే ఈ దిశ సమావేశం ముఖ్య ఉద్దేశంగా ఎంపీ చెప్పారు. జిల్లా అభివృద్ధి ప్రణాళిక, ప్రభుత్వశాఖల మధ్య సమ్వనయంపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడానికి ప్రతి మూడు నెలకొకసారి ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం 67 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి పథకం ప్రయోజనాన్ని మన జిల్లా ప్రజలకు అందించడం, జిల్లా అభివృద్ధికి కృషి చేయడం పార్లమెంటు సభ్యుడిగా తన బాధ్యత అని వేమిరెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు ఆయన ప్రధానంగా ఈ కమిటీ సమావేశంపైనే తనతో ప్రస్తావించారని, జిల్లాలో ఈ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని తనతో చెప్పారన్నారు. గుజరాత్‌లో కేంద్ర జలశక్తి మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని తన పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారని, ఒకసారి ఆ నియోజకవర్గాన్ని సందర్శించి అధ్యయనం చేయాలని ప్రధాని సూచించినట్లు ఎంపీ చెప్పారు. జిల్లాస్థాయి అధికారులందరూ కూడా తమశాఖల పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కూడా ప్రజలకు చేరువ చేయడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులకు ఎటువంటి ఇబ్బంది లేదని, కేంద్ర ప్రభుత్వం నుండి తగిన సహాయ సహకారాలు అందుతాయని ఎంపీ చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గాల సమస్యల పరిష్కారానికి పది పార్లమెంటు నియోజకవర్గాలను ఒక సీనియర్ కేంద్ర మంత్రికి కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలోని మారుమూల గ్రామానికి కూడా రోడ్డు కనెక్టివిటీ కల్పించేందుకు ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మిస్తున్న అన్ని గృహాలను కూడా పేదలకు ఉపయోగపడేలా త్వరగా నిర్మించాలన్నారు. జల్‌జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన, భేటీ బచావో భేటీ పడావో, పిఎం పోషణ (మిడే డే మీల్స్), జనని సురక్షి యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, కస్తూర్బగాంధీ బాలికల విద్యాలయాలు, సామాజిక పింఛన్లు, ఉపాధిహామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్ మొదలైన పథకాలను సక్రమంగా వినియోగించుకునేందకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పేర్కొన్నారు.

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ : గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూసార పరీక్షల ఫలితాలను రైతులకు అర్థమయ్యేలా వివరించడం లేదని, పరీక్షలు చేసిన తర్వాత భూమి లోటుపాట్లను రైతుకు వివరించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి సత్యవాణికి సూచించారు. అలాగే అంగన్వాడి సాక్ష్యం పథకం పై ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని, ఎంపిక చేసిన అంగన్వాడి కేంద్రాల వివరాలను తెలపాలని ఐసిడిసిఎస్ అధికారికి సూచించారు.

కావలి శాసనసభ్యులు దగ్గుమాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ : ఆరోగ్యశ్రీ తరహాలో ప్రధానమంత్రి ఫసల్ బీమా ను అమలు చేయాలని, ఒక హెక్టారుకు రూ 420 ప్రీమియం చెల్లించడం రైతుకు కష్టతరంగా ఉందని, ఈ ప్రీమియంను కూడా కేంద్ర ప్రభుత్వం చెల్లించేలా కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల సేవలు ఎంతో ప్రాముఖ్యత గలవని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం విలువను తెలిసేలా ప్రతి అంగన్వాడి కేంద్రంలో డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఐ సి డి ఎస్ పి డి కి సూచించారు. జిల్లాను ఒక యూనిట్ గా తీసుకుని వర్షాలకు నీరు చేరుతున్న అంగన్వాడీ కేంద్రాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రావెల్ తో పూడ్చించే కార్యక్రమాన్ని చేపట్టేలా ఆలోచన చేయాలని ఎంపికి విజ్ఞప్తి చేశారు. ప్రహరీ గోడ లేని పాఠశాలను గుర్తించి గోడలు నిర్మించాలని కోరారు. తొలుత వ్యవసాయం, ఐసిడిఎస్, వైద్యం, గృహ నిర్మాణం, సమగ్ర శిక్ష, విద్య, నీటిపారుదల, పంచాయతీరాజ్, డి ఆర్ డి ఏ, డ్వామా తదితర శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి ఆర్ డి ఏ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్లు నాగరాజుకుమారి, గంగాభవాని, సుశీల, వేణుగోపాల్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాది పేదోళ్ల సమస్యల పట్ల స్పందించే ప్రభుత్వం

అనారోగ్య పీడితులను ఆదుకున్న సిఎం చంద్రబాబు కి కృతజ్ఞతలు

నెల్లూరు రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త అధికారంలోనికి వచ్చిన ఆరు నెలల వ్యవధిలో అనారోగ్య పీడితులకు 5 సార్లు ముఖ్యమంత్రి సహాయనిధి అందచేసిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వేమిరెడ్డి దంపతులు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి చెందిన కోలమ్మల శ్రీనివాసులు కు 3 లక్షల 90 వేళా 890 రూపాయలు, ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామానికి చెందిన చెముడుగుంట అవినాష్ కు 2 లక్షల 13 వేల 640 రూపాయలు, కొడవలూరు మండలం మిక్కిలింపేటకు చెందిన బడుగు జస్మితకు 2 లక్షల 29 వేలు, విడవలూరు మండలం వడ్డిపాళెం వాసి బెల్లంకొండ అరుణకు 1 లక్షా 72 వేల 575 రూపాయలు, విడవలూరు మండలం అలగానిపాడు గ్రామానికి చెందిన పొనుగంటి సుధాకర్ కు 1 లక్ష 61 వేల 085 రూపాయలు, కొడవలూరు మండలం బొడ్డువారిపాళెం గ్రామానికి చెందిన వడియార ప్రార్థ సారథి కు 1 లక్ష 54 వేల 838 రూపాయలు, కోవూరు మండలం పాటూరు వాసి నెల్లూరు నాగేంద్ర కు 1 లక్ష 54 వేల 217 రూపాయాలు, కోవూరు మండలం జమ్మిపాళెం వాసి వేములచేడు దయాకర్ కు 1 లక్ష 36 వేల 841 రూపాయలు, విడవలూరు మండలం రామతీర్థం వాసి పూడి రమేష్ కు 87 వేళా 103 రూపాయలు, ఇందుకూరుపేట మండలం పున్నూరుకు చెందిన బాలబొమ్ము వెంకట శేషయ్య కు 2100 వేల రూపాయల ముఖ్యమంత్రి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు 5 విడతలుగా 45 లక్షల 89 వేల 334 రూపాయల చెక్కులు పంపిణి చేసినట్లు వివరించారు. అనారోగ్య బాధితులకు సిఎంఆర్ ఎఫ్ చెక్కులు అందచేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్ పి ఛైర్మన్ చెంచల బాబు యాదవ్, ఇందుకూరు పేట టిడిపి అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, విడవలూరు టిడిపి ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, యువ నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి ఇంచార్జి అడపాల అనీష్ రెడ్డి టిడిపి నాయకులు ఆవుల వాసు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ అజీజ్‌ను సన్మానించిన ఆవాజ్ సభ్యులు

నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా నియమితులై పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా షేక్ అబ్దుల్ అజీజ్‌ని, నగరంలోని హరినాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో శనివారం అబ్దుల్ అజీజ్‌ని ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అజీజ్‌కి శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్‌భాషా, షేక్ నజీర్ భాష, సయ్యద్ సర్ధార్ అహ్మద్, సయ్యద్ అన్సర్ లు ఉన్నారు.

10 కిలోల గంజాయిని పట్టుకున్న రూరల్ పోలీసులు

ఇద్దరు అరెస్ట్... సెల్‌ఫోన్ స్వాధీనం

కావలి డీఎస్పీ పి శ్రీధర్

కావలి, డిసెంబర్ 21 ప్రభాతవార్త కావలి ప్రాంతంలో గంజాయి విక్రయాలు, అక్రమరవాణాపై పోలీసులు పంజా విసిరారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలమేరకు గంజాయిని తుదముట్టించేందుకు పోలీసులు నిఘాను ముమ్మరం చేశారు. అందులో భాగంగా కావలి రూరల్ పోలీసులు అక్రమంగా తరలివెళుతున్న గంజాయిని పట్టుకున్నారు. దాదాపు 1.75వేలరూపాయల విలువ కల్గిన 10 కిలోల 45 గ్రాముల గంజాయి ప్యాకెట్లు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. శనివారం కావలి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ పి.శ్రీధర్ వివరాలు వెల్లడించారు. గత కొంతకాలంగా కొంతమంది వ్యక్తులు నేషనల్ హైవేమీద గంజాయిని అక్రమంగా రవాణాచేస్తున్నారన్న సమాచారం మేరకు నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్, కావలి డీఎస్పీ శ్రీధర్‌ల సూచనల మేరకు రూరల్ పోలీసులు గంజాయిపై నిఘాపెట్టారన్నారు. అందులో భాగంగా ఈ నెల 20వ తేదీ రాబడిన సమాచారం మేరకు కావలి సమీపంలోని ముసునూరు టోల్ ప్లాజా దాటిన తర్వాత నెల్లూరువైపు రోడ్డులో వంద మీటర్ల దూరంలోగల లారీ కాటాకుపోవు రోడ్డు జంక్షన్‌వద్ద ఒక ట్రావెలింగ్ బ్యాగ్ పట్టుకుని ఉన్నవ్యక్తి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. విశాఖపట్నం ఏరియాకు చెందిన రాజువద్దనుండి గంజాయిని కొనుగోలుచేసి బెంగుళూరుకు తీసుకునివెళ్లి రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్ వద్ద ఉండే ఆటోడ్రైవర్లకు, కూలీలకు అమ్ముతున్నట్లు తెలిపారన్నారు. గతంలోకూడా వేలు, రాజు ఇద్దరూ కొనుగోలుచేసి తీసుకునివెళుతున్నట్లు తెలిపారు. నేషనల్ హైవేమీద లారీలలో గంజాయి తీసుకుని బెంగుళూరుకు వెళ్లేవారన్నారు. అదే విధంగా ఈ నెల 19వ తేదీ రాత్రి ఎలమంచలినుండి గంజాయిని తీసుకుని లారీలో వస్తున్న వారిని ముసునూరు టోల్‌ప్లాజావద్ద నిఘావేసి పట్టుకోవడం జరిగిందన్నారు. బెంగుళూరుకు వెళ్లేందుకు లారీకోసం నిరీక్షిస్తుండగా పోలీసులు పట్టుకున్నారన్నారు. వారివద్ద ఉన్న 10కిలోల 45 గ్రాముల గంజాయిని, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అరెస్ట్‌చేయడం జరిగిందన్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు సిటీ మక్కాన్‌రోడ్ శివాజీనగర్‌కు చెందిన వేలు, విశాఖ పట్నం ప్రాంతానికి చెందిన రాజులను పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్‌చేశారు. ఈ దాడుల్లో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు, రూరల్ ఎస్ఐ సిహెచ్ తిరుమలరెడ్డి, ఎం బాజీబాబు, రూరల్ పోలీసులు రాధయ్య, కె ప్రసాద్‌లు పాల్గొన్నారు.

రెండురోజుల్లో 12 1/2 కిలోల గంజాయి పట్టివేత

కావలిలో రెండురోజుల్లో పోలీసులు పన్నెండున్నర కిలోల గంజాయిని పట్టుకుని సంచలనం సృష్టించారు. కావలి టూటౌన్ పోలీసులు రెండున్నర కిలోల గంజాయిని పట్టుకోగా రూరల్ పోలీసులు 10 కిలోల గంజాయిని

ధ్యానం వలన ఏకాగ్రత పెరుగుతుంది.

కోవూరుడిసెంబర్ 21 ప్రభాతవార్త : ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు ధ్యానాన్ని అలవాటు చేసుకోవడం వలన వారిలో ఏకాగ్రత మరింత పెరుగుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ నెల్లూరు అధ్యాపకులు. టి రామకృష్ణ తెలియజేశారు. కోవూరులోని శాంతినగర్ లో ఉన్న వశిష్ట ఆంగ్ల మధ్య పాఠశాలలో శనివారం డిసెంబర్ 21వ తేదీన ఐక్యరాజ్యసమితి.అంతర్జాతీయ ధ్యాన దినో త్సవం గా ప్రకటించిందని ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ధ్యానం చేయాలని దానివలన మానసిక ప్రశాంతత పెరిగి ఉత్పాదక త. పెరుగుతుందన్నారు తద్వారా పిల్లల్లో ఏకాగ్రత పెరిగి మంచి మార్కులు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు ఈ సందర్భంగా ఆయన ధ్యానం చేయడం వలన వచ్చే ఉపయోగాలను విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కోడూరు రాధికా రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

విద్యుత్ ట్రూ అప్ చార్జీలు ప్రభుత్వమే భరించాలి

బిట్రగుంట డిసెంబర్ 21 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులపై మోపిన విద్యుత్తు ట్రూ అప్ చార్జీలు ప్రభుత్వమే భరించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన బోగోలు ట్రాన్స్కో కార్యాలయం ఎదుట శనివారం ట్రూ ఆఫ్ చార్జీలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మండల సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ప్రభు త్వ నేతలు తమ ఎన్నికల ప్రచారంలో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపమని చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు బిగించమని హామీ ఇచ్చారని, అయితే అవన్నీ తుంగలో తొక్కి నేడు అమలు చేయడం చాలా దారుణం అన్నారు.తక్షణమే నిర్ణయాలు ఉపసం హరించుకోకపోతే ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

హబ్బా... పడవలో పూడికతీత పనులు మరిచిపోయావా కాకాని...

పొదలకూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లోనే కాక ఇతర ఏ రాష్ట్రంలో కూడా అవినీతికి పాల్పడటంలో సరికొత్త మార్గాలను అన్వేషించి అమలు చేసి అవినీతికే పితామహుడుగా పేరొందిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కాల్వాలలో పూడిక తీత పనులకు పడవలను ఉపయోగించి దొంగలెక్కలతో కోట్లు కాజేసి దేశం నివ్వెరపోయే విధంగా అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రెస్‌గా ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి నేడు కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పూడికతీత పనులను విమర్శించడం సిగ్గు చేటు అని పొదలకూరు మండల టిడిపి మండలాధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు విమర్శించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా పార్టీలో సీనియర్ నేతగా సేవలందించిన ప్రభగిరి పట్నంకి చెందిన పెంచలయ్య హఠాత్మరణం పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో పూడికతీత పనులకు ఆరు కోట్లు నిధులు మంజూరు అయితే సోమిరెడ్డి 20 కోట్లు తిన్నారని మతిభ్రమించిన కాకాణి మాట్లాడటం వింతగా ఉందని అన్నారు. సోమిరెడ్డి హయాంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సాగునీటి కాల్వలో పూడికతీత పనులను మిషన్లు పెట్టి పూర్తిగా పూడికను తీసి సాఫీగా నీరు సాగేందుకు చర్యలు చేపడుతుంటే కాకాణి ఓర్చుకోలేకపోతున్నాడని కాకాణి హయాంలో పూడికతీత పనులకు ఉపయోగించిన పడవల్లో పూడికతీత పనులను చూపూ ఫోటోలను విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. మండలంలోని చెన్నారెడ్డిపాలెం సాగునీటి కాలువలో నీరు రావడం లేదని కాకాణి నానా హంగామా చేస్తున్నారని నిజం తెలుసుకోవాలంటే గ్రామానికి వెళ్దామని సాగు నీటి కాలువ పనితీరును పరిశీలిద్దామని కాకాణికి సవాల్ విసిరారు. కాకాణి చెప్పే అబద్దాలు ప్రజలు నిశిత్తంగా గమనిస్తున్నారని హాస్యాస్పదంగా ఉన్నాయంటూ చర్చించుకుంటున్నారని ఆయన విమర్శించారు. 2014 - 19 మధ్య జరిగిన పూడికతీత పనులు మినహా 2019 - 24 మధ్య ఎక్కడా పనులు చేపట్టక కాల్వలు పూడిపోయాయని ప్రతి ఒక్క రైతు పొలానికి నీరు చేరాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరితపిస్తున్నారని ఆయన తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంట్లో డబ్బులు లెక్కించే యంత్రాలకు పనులు లేక ఖాళీ ఉండడంతో కాకాణి కలవరపడుతున్నాడని మతిభ్రమించి మాట్లాడుతున్నారని సోషల్ మీడియాలో నిత్యం సోమిరెడ్డి పై అసభ్యపదజాలంతో అవాకులు, చవాకులు పేల్చుతున్నారు. కాకాణి భాష తీరు మార్చుకోకపోతే ఆయన ఉపయోగించే భాషలోనే మేము సమాదానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని మస్తాన్ బాబు ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కోడూరు భాస్కర్ రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయుడు, మల్లికార్జున యాదవ్, టిటిడి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిపాడులో ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మర్రిపాడు, డిసెంబర్21, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మర్రిపాడులో శనివారం వైసిపి వ్యవస్థాపక అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి 52వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మర్రిపాడులోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా కేక్‌ను కట్‌చేసి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. నాడు-నేడు కార్యక్రమం విద్యావ్యవస్థలోనే అనూహ్యమైన సంస్కరణకు నాంది పలికిందన్నారు. విద్యాలయాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగి విద్యార్థులు విద్యాభివృద్ధిలో రాణించారన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, చేయూత, అని రంగాల వారికి ఆర్థికసాయమందించి వారి ఆర్థికపురోభివృద్ధికి కృషి చేశారన్నారు. గ్రామాల్లో వైసిపి శ్రేణులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, వైసిపి నాయకులు రవీంద్రబాబు, చంద్రా నారాయణస్వామి, ప్రతాప్‌రెడ్డి, హజరత్‌రెడ్డి, గువ్వల వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ లో ప్రీ క్రిస్మస్ పండుగ సంబరాలు

నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్య తేజల సహకారంతో శనివారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకలలో అదనపు కమిషనర్ నందన్ హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో దేదీప్యమైన విద్యుత్ కాంతుల నడుమ క్రీస్తు జననానికి సంబందించిన ముఖ్య ఘట్టాలను వివరిస్తూ సంగీత వాయిద్యాల నడుమ క్రీస్తు గానమును కార్యాలయ సిబ్బంది ఆలపించారు. అనంతరం ఆనందోత్సాహాల నడుమ భారీ కేక్ కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. నగరపాలక సంస్థ సిబ్బందికి, నగర ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలను అదనపు కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ హరి వర్మ, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగరపాలక సంస్థ ఉద్యాన శాఖాధికారి ప్రదీప్ కుమార్, సబ్ రిజిస్ట్రారు విజయ రాణి, అన్ని విభాగాల అధికారులు, పాస్టర్లు నోవాహు, ఏజ్ర సిబ్బంది పాల్గొన్నారు..

రెవెన్యూ సమస్యల పరిష్కారమే సదస్సుల ముఖ్య ఉద్దేశం : తహసిల్దార్

వింజమూరు, డిసెంబర్21, ప్రభాతవార్త: గ్రామాల్లో నెలకొన్న భూసమస్యలను పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూసమస్యల పరిష్కారానికి మార్గం చూపుతుందని తహసిల్దార్ హమీద్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని జనార్ధనపురం లో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ దోసాని రమణయ్య హాజరయ్యారు. రైతులు పలు రకాల సమస్యలపై 73 దరఖాస్తులను అందజేశారు. వీటన్నింటిని త్వరితగతిన పూర్తిచేసి సమస్యలను పరిష్కరిస్తామని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ఇమ్రాన్‌ఖాన్, విఆర్ఓ మల్లిఖార్జున, మండల సర్వేయర్ రవి, పంచాయతీ కార్యదర్శి , గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు జగనన్న : మాజీ ఎంపిపి చైర్మన్ అలీ అహ్మద్

వరికుంటపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన నాయకుడు మన మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఉదయగిరి మాజీ ఎంపిపి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని తోటల చెరువు పల్లి గ్రామంలో వైకాపా నేతలు పగడాల వరలక్ష్మయ్య, ముల్లంగి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా జగనన్న పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కేకు కట్ చేసి జన నేతకు జన్మదిన శుభాకాంక్షలు వైకాపా శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, స్థానిక నేతలు వేల్పుల పెద గురవయ్య, జయప్రకాశ్, పగడాల మాలకొండయ్య, పగడాల మాల్యాద్రి, పగడాల రవి, షేక్ మౌలాలి, భాష, కేశవకుమార్, కనకాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

అనుమనముద్రంపేట, డిసెంబర్21, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాసరామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా ఇండియన్ మ్యాథ్‌మాటిక్స్ డే వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.వి.రమణారెడ్డి , ప్రధానోపాధ్యాయులు కె.దొరస్వామిరెడ్డిలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గణితంలో ప్రాథమిక స్థాయిలో 1నుంచి5వ తరగతి విద్యార్థులకు గణితంలో క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. హైస్కూల్ విద్యార్థులకు గణితంలో ఐదు రౌండ్లలో క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు గణితంలో ఫార్ములాలను ఉపయోగించి వివిధ రకాల రంగవల్లులను వేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ సేవలను, రచనలను, నిరూపణలను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనాఉంది కావలి డీఎస్పీ పి శ్రీధర్

కావలి, డిసెంబర్21 ప్రభాతవార్త : విద్యార్థులకు సృజనాత్మకతతోపాటు బాల్యంనుంచే సామాజిక స్పృహ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కావలి మున్సిపాలిటీవరిధిలోని ముసునూరు రెడ్‌ఫీల్డ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కిడ్స్ ఫెయిర్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్తు సమాజం ఉన్నతవిలువలతో కొనసాగాలంటే బాల్యంనుంచే విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. నేడు యువతను పక్కదారి పట్టించే అంశాలు ఎన్నో ఉన్నాయన్నారు. అందువల్ల నైతికవిలువలు ఉంటేనే మంచి సమాజం వస్తుందన్నారు. కేవలం పుస్తకాలకు, తరగతి గదులకు విద్యార్థులను పరిమితం చేయకుండా ఇలాంటి కార్యక్రమాలను తరచూ ఏర్పాటుచేయాలని డీఎస్పీ కోరారు. రెడ్‌ఫీల్డ్ కరస్పాండెంట్ సాయిఅభినవ్, అకడమిక్ హెడ్ నీహారికలను ఆయన అభినందించారు. వివిధ అంశాలపై విద్యార్థులను ఆయన ప్రశ్నించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌ఫీల్డ్ కరస్పాండెంట్ అభినవ్ మాట్లాడుతూ ప్రకృతి వాతావరణంలో చదువుఅంటే ఆట అనేభావన కల్పిస్తూ విద్యార్థులకు విద్యనందిస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా పకృద్దీన్ బాబా గంధమహోత్సవం

అనుమనముద్రంపేట, డిసెంబర్21, ప్రభాతవార్త: మండలకేంద్రమైన ఏఎస్‌పేటలో వెలసియున్న పురాతన దర్గా హజరత్ సయ్యద్ పకృద్దీన్ షావలి ఉరఫ్ పక ృద్దీన్ బాబా గంధమహోత్సవం శుక్రవారం రాత్రిఅంగరంగవైభవంగా నిర్వహించారు. గంథాన్ని దర్గా సజ్జాదా సయ్యద్ ఆరీఫ్ హుసేన్ ఇంటి నుండి గంథ కలశాన్ని ఆరిఫ్ హుసేన్‌కుమారుడు ఆదిల్ హుస్సేన్ తలపై ఉంచుకొని మేళతాళాలతో , భక్తి కీర్తనలతో ఫకీర్ల జరూబులతో బాణాసంచా మోతల మధ్య పూలచాందినీలో ఊరేగింపుగా తీసుకువుచ్చి ముందుగా స్థానికంగా ఉన్న ప్రముఖ పుణ్యక్షే త్రమైన హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌రసూల్ వారి పెద్ద దర్గాలో గంథలేపనం చేసి ఫాతిహాలు దివారు. అక్కడినుండి ఫకృద్దీన్ బాబా దర్గాకు గంథం చేర్చి హజరత్ వారి సమాధికి గంథలేపనం చేసి ప్రత్యేక సలాములు పాడి ఫాతిహా చదివి దువా చేశారు. అనంతరం గంథప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. గంథమహోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా హాజరయ్యారు. శనివారం ఉరుసు దీపాలంకరణ గావించారు. ఆదివారం తహలీల్‌ఫతేహాలు నిర్వహిస్తామని దర్గా సజ్జాదా ఆరిఫ్ హుస్సేన్ తెలిపారు. గంథమహోత్సవానికి ముఖ్య అతిథిగా పెద్ద దర్గా సజ్జాద నషీన్ఎస్.జి.ఎన్.హఫీస్‌పాషా హాజరయ్యారు.

బౌద్ధధర్మ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

వింజమూరు, డిసెంబర్21, ప్రభాతవార్త: అంబేద్కర్ ధర్మపోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 25న నెల్లూరులో జరిగే నవయాన బౌద్ధధర్మ స్వీకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎడిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇంగిలాల రామచంద్రరావ్ కోరారు. శనివారం వింజమూరులో ఎడిపిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1995 డిసెంబర్ 25న నెల్లూరు కేంద్రంగా అంబేద్కర్ విజయం ప్రాపంచిక దృక్పథంతో అంబేద్కర్ ధర్మపోరాట సమితి ఆవిర్భవించిందన్నారు. మూడుదశాబ్దాలుగా నవయాన బౌద్ధంతో భారతదేశంలోని సాంస్కృతిక విప్లవ ఉద్యమాన్ని నడుపుతుందన్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఆరుసార్లు నవయాన బౌద్ధధర్మ స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సుమారు 16వేల మందిని కులరక్కసి నరకం నుండి విముక్తి చేశామన్నారు. నెల్లూరు నగరంలో 7వ సారి డిసెంబర్ 25న అంబేద్కర్ భవనంలో నవయాన బౌద్ధధర్మస్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఇప్పటివరకు బౌద్ధధర్మాన్ని జీవన ధర్మంగా స్వీకరించకుండా ఉన్నవారందరిని ఆహ్వానిస్తున్నా మన్నారు. నవయాన బౌద్ధధర్మాన్ని జీవన ధర్మంగా స్వీకరించి అంబేద్కర్‌కు నిజమైన వారసులుగా నిరూపించుకోవాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. అంటరాని జాతి ప్రజలను ఉద్దేశించి బౌద్ధధర్మాన్ని ఎవరు స్వీకరించినా స్వీకరించకపోయినప్పటికీ అంబేద్కర్ వాదులు స్వీకరించడమే కాకుండా బౌద్ధమత వ్యాప్తికి కృషి చేయాలని ఆయన కోరారు. బౌద్ధమతం ఒక భారతదేశానికే కాకుండా ప్రపంచం మొత్తానికి అవసరమని అంబేద్కర్ చాటారన్నారు. బౌద్ధమతంలో ప్రజ్ఞ, సమత, కరుణ అనే మూడు మహోన్నత సూత్రాలను అందించిందని అందువలనే బౌద్ధమతాన్ని స్వీకరించాలన్నారు. ఈకార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రామన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎడిపిఎస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నిజమాల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి ఆకశయ్య, గుజ్జు చెన్నయ్య, జ్యోతి చిన్నంకుల్ , జయరాములు, కేశవరావ్, కృష్ణయ్య , శ్రీనివాసులు , మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కలిగి ఉండాలి

గంగవరం(కోవూరు), డిసెంబరు 21 ప్రభాతవార్త : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓటు హక్కు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాల్లో ఓటు హక్కు అనేది వజ్రాయుధంతో సమానమన్నారు. ప్రజలకు మేలు చేసే వారిని ఎన్నుకోవడంలో ఓటు అనేది అత్యంత కీలకమన్నారు. అటువంటి ప్రధాన్యత కలిగి ఓటును పూర్తిస్థాయిలో యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనవరి నాటికి 18 సంవత్సరాలు పూర్తయ్యే వారు ఈ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ ఓటు హక్కు తదితర అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సహకార శాఖ అధికారి బి. గురప్ప

సొసైటీల కంప్యూటరైజేషన్ వలన పారదర్శకత

కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : జిల్లాలో ఉన్న 78 సహకార సొసైటీలకు గానూ ప్రస్తుతానికి 75 సొసైటీల్లో కంప్యూటరైజేషన్ కార్యక్రమం పూర్తి అయిందని దీని వలన పారదర్శకత వస్తుందని జిల్లా సహకార శాఖ అధికారి బి. గురప్ప అన్నారు. కోవూరులోని పడుగుపాడు సహకార సొసైటీని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి 78 సొసైటీల్లో ఈ కంప్యూటరైజేషన్ కార్యక్రమం పూర్తయిందని , 2024 ఆర్థిక సంవత్సరానికి చెందిన రికార్డులను కంప్యూటర్‌లో ఆన్‌లైన్ చేయాల్సి ఉందన్నారు. రానున్న జనవరి నెల నుంచి జిల్లాలోని అన్ని సహకార సొసైటీల్లో మొత్తం సేవలు ఆన్‌లైన్‌లోనే జరుగుతాయన్నారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సొసైటీ అభివృద్ధికి గానూ 12 రకాల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సహకార్‌సే సమృద్ధిలో భాగంగా 2.30 లక్షల నూతన బహుళ ప్రయోజనకర సొసైటీల అభివృద్ధికి ఈ మంత్రిత్వ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సొసైటీల ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడం, రేషన్, ఎల్‌పీజీ, జన ఉచిత కేంద్రాలు, మీసేవ, సూపర్ మార్కెట్‌లు, సీఐజీ కేంద్రాలు ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సేవలు రైతులకు అందించడం, పండిన పంటకు ప్రొక్యూర్‌మెంట్ చేయడం, గోదాముల ఏర్పాటుతో పాటు గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే అన్ని బహుళ ప్రయోజనాలను ఈ సొసైటీల ద్వారా కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుతం సహకార సంఘాల సభ్యుల కేవైసీ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ సీఈవో కొండూరు గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

లైసెన్సు , హెల్మెట్ లేకుంటే జరిమానా తప్పదు

కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనాన్ని నడిపే వాహన చోదకులు తప్పనిసరిగా లైసెనుకస కలిగి ఉండడమే కాకుండా హెల్మెట్ ధరించి ఉండాలని లేనిపక్షంలో జరిమానా తప్పదని రవాణాశాఖ అధికారి పూర్ణచంద్రరావు అన్నారు. కోవూరు పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో లైసెన్సులు, హెల్మెట్‌లు లేని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు ద్విచక్ర వాహనాన్ని నడిపి ప్రమాదం సంభవిస్తే వాహన యజమాని పైనే కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కాలేజీ యువత లైసెన్సులు, హెల్మెట్లు లేకుండా ప్రయాణిస్తున్నారని, దీని వలన వారి భవిష్యత్తే అంధకారం అయ్యే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికే కళాశాలల్లో కూడా యువతకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

ధ్యానంపై దృష్టి సారించాలి

కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యక్తులు వారి బిజీ జీవితాల నుంచి సంపూర్ణత, ధ్యానంపై దృష్టి పెట్టడానికి సమయాన్ని వెచ్చించాలని ప్రోత్సహిస్తున్నామన్నారు. హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ నుంచి డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బిజీ షెడ్యూల్స్ కారణంగా మానసిక ఒత్తిడి పెరిగి అనారోగ్యం పాలయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధ్యానంపై దృష్టి సారిస్తే మానసిక ఒత్తిడి తగ్గి మెరుగైన మానసిక స్పష్టత వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్ఎన్‌హెచ్ విభాగాధిపతి పీఎం కిషోర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు కోవూరులోని వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన కేక్‌ను జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, యువ నేత అత్తిపల్లి అనూప్‌రెడ్డి ఆధ్వర్యంలో కట్ చేసి నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో సుపరిపాలన , స్వర్ణయుగం జరిగిందన్నారు. నేరుగా తాడేపల్లి నుంచి వివిధ పథకాల రూపంలో ప్రజల ఖాతాలో నిధులు పడేవన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగిన ఏకైక నేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ ఏడు నెలల కూటమి పాలనలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, నిత్యావసర ధరలు ఆకాశాన్నంటున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. మరలా ఈ రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. వలంటీ

ఎంపి వేమిరెడ్డి సాక్షిగా అధికారులను దడదడలాడించిన ఎమ్మెల్యే దగుమాటి పాలకులపట్ల ప్రోటోకాల్ పాటించరా

నెల్లూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త : నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సాక్షిగా అధికారులను దడదడలాడించి మండిపడ్డ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సంచలనం సృష్టించారు. నెల్లూరు జిల్లాపరిషత్ కార్యాలయంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అద్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటి (దిశ) సమావేశంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. తనదైన శైలిలో మాట్లాడారు. ప్రోటోకాల్ విషయంపై అధికారుల చర్యలను తప్పుపడుతూ మండిపడ్డారు. మా నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న దిశ మీటింగ్‌కు జిల్లాలోని మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఇతర ప్రజాప్రతినిధులకు సమాచారం అందలేదన్నారు. ఇది చాలా దారుణమన్నారు. తమ పిఏలకు వాట్సాప్‌లో మెసేజ్ వచ్చిందన్నారు. ఇంతపెద్ద సమావేశానికి నేరుగా తమకు సమాచారమివ్వకుండా పిఏలకు చెప్పడం ఏమిటని జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే దగుమాటి నిలదీశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఈ సమావేశానికి జెడ్పీసీఈఓ లెటర్ రూపంలో మీ పేషికి పంచించారని ఎమ్మెల్యే దగుమాటికి చెప్పారు. ఆగ్రహం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే దగుమాటి పిఏకు సమాచారమిచ్చారన్నారు. పిఏలతో మీటింగ్ నిర్వహిద్దామా అంటూ కలెక్టర్‌ను ప్రశ్నించారు. ఇంకోసారి ఇలా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. అధికారుల తీరును ఎండకడుతూ కావలి ఎమ్మెల్యే దగుమాటి చేసిన వ్యాఖ్యలు జిల్లాలోనే అధికారులకు దడపుట్టించినట్లయింది.

సూపర్ సిక్స్ పథకం విఫలం వైకాపానేత

విడవలూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ ఏఎంసి చైర్మన్ పూండ్ల అచ్యుత్ రెడ్డి నివాసంలో ఎంపీమాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆదేశాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎన్నికల ప్రచారాలలో సూపర్ సిక్స్ పథకం ప్రజలకు అందిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి వాగ్దానాలను నెరవేర్చకపోగా మాటలు చెబుతు రైతులకు అన్యాయం చేస్తున్నారు. మరల జగన్న ప్రభుత్వం వస్తుంది రాష్ట్ర ప్రజలకున్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండూరు వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, ఎంపీటీసీ లు జగన్మోహన్, ఉదయ భాస్కర్, బెల్లంకొండ శ్రీధర్, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

వరికుంటపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక పథకాలను బ్యాంకుల ద్వారా అమలు చేస్తున్నారని ,ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరికుంటపాడు కెనరా బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు.శనివారం వరికుంటపాడు సచివాలయం వద్ద సోసైటి ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్టు కౌన్సెలర్ లు పి.హరిష్,టి.రామ్మోహన్,శశికుమార్ ల ఆధ్వర్యంలో గ్రామ స్థాయి జన సురక్ష ,ఆర్థిక ఆక్షరాస్యత పై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో కెనరా బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకుల ద్వారా అనేక పథకాలు అమలు అవుతున్నాయని అందులో భీమా పథకాలు ప్రజలకు ఎంతో అవసరం అని ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకుల ద్వారా 20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. కళాజాత బృందం పాటలతో అలరించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్,రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ,టిడిపి నేత షేక్ పీరయ్య,ఎపీయం సుధాకర్ ,వెల్ఫేర్ అసిస్టెంట్ షంషీర్,విఎఎ చంద్రశేఖర్ , విఓఎ యాదాల అనిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఆత్మకూరు, డిసెంబర్21,ప్రభాతవార్త: పేద ప్రజలకు తాను ఇచ్చినమాటకు కట్టుబడి ఐదేళ్ళపాడు సువర్ణ పాలన అందించాలని , మాటకు కట్టుబడే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అని పలువురు వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ వైసిపి నాయకులు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా భారీ కేక్‌ను కటిచేసి పంచిపెట్టి సంబరాలు జరిపారు. అనంతరం ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నిరుపేదల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.రాజకీయాల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైఎస్‌జగన్ నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్య, సంగంమండల వైసిపి కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ మాజీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, ముడి మల్లిఖార్జున, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, వెంగళరెడ్డి, బాలచంద్రారెడ్డి, సురేంద్రరెడ్డి, బాలఅంకయ్య, సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయబ్, శ్రీనివాసులునాయుడు, హరిబాబు, మణి, జమ్రు అధిక సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

సూర్యఘర్‌పై విస్తృత ప్రచారం చేయండి

నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకంపై ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు విస్తృతమైన అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని విద్యుత్ భవన్లో విజయన్ విద్యుత్ భవన్‌లో మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ ముప్తి బిజిలీ వినియోగిస్తున్న గృహాలను గుర్తించి వారితో మాట్లాడి సౌర విద్యుత్ ఉపయోగాలను తెలియజేయాలన్నారు. సౌర విద్యుత్ తో ఆర్థిక భారం తగ్గడమే కాక మిగులు విద్యుత్ ద్వారా మరింత ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. కాలనీలోని ఇళ్లపై సౌర పలకల ఏర్పాటుకు అనువుగా లేనిచోట కాలనీ సమీపంలోని ఖాళీ స్థలాలను గుర్తించి రెవెన్యూ అధికారులతో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు. గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని తెలియజేశారు. జిల్లాలో దాదాపు 1,25,000 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పొందుతున్నారని వారికి సూర్యఘర్ క్రింద ఉచిత విద్యుత్ అందించాలని ప్రభుత్వం తెలిపిందన్నారు. ప్రతి సర్వీసును తనిఖీ చేసి వినియోగదారునికి సూర్యఘర్ పథకం గురించి తెలియజేయాలని ఆదేశించారు. వినియోగదారుల నుండి ఆధార్, ఫోన్ నెంబర్, కరెంట్ బిల్లులతో సోలార్ పలకల రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. సబ్ స్టేషన్ లోని ఫీడర్ల పరిధిలో సర్వే నిర్వహించాలని ప్రభుత్వ ఖాళీ స్థలం ఎంత ఉందో నివేదిక సమర్పించాలని అక్కడ ఒక మోగా వాట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సోలార్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తే వ్యవసాయం ఫీడర్లకు కూడా ఉచిత విద్యుత్‌ను అందించవచ్చని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2024 నిర్ధేశాలకు అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ రాష్ట్రంగా ముందుకెళ్లాలని, సోలార్ పరికరాలు వాడకం పెంచుకోవాలని అప్పుడే మనం పూర్తి ఫలితాలు పొందవచ్చని, సోలార్‌తో పని చేసే పరికరాల వలన విద్యుత్ ఆదా అవడంతో పాటు మనమే విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో దాదాపు 5500 రిజిస్ట్రేషన్స్ జరిగాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వినియోదారులు ఈ పథకాన్ని విరివిగా వినియోగించుకోవాలని తెలియజేశారు.

ఘనంగా జననేత జగనన్న పుట్టిన రోజు వేడుకలు



వరికుంటపాడు, డిసెంబర్20, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి,సంక్షేమ పథకాల రథసారథి ,జననేత, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వరికుంటపాడు బస్ స్టాండ్ సెంటర్ లో మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు,మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు.కేకు ను కట్ చేసి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన నేత జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమములో వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ పార్టీ అధినేత జగనన్న 52 వ జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకం అని అన్నారు.అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందజలో ఉంచారన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన నేత మా జగనన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమములో మండల నేతలు రాయవరపు మధుసూధన్‌రావు,మేడసాని చెన్నకేశవులు,వెంకటేశ్వర్లురెడ్డి, యర్రగూటి మాలకొండారెడ్డి,సర్పంచ్‌లు యరమల.ప్రభాకర్‌రెడ్డి ,సుబ్బారెడ్డి,ఉప సర్పంచ్ లు రసూల్,గడ్డి నరేష్, నాయకులు పగడాల వరలక్ష్మయ్య,మోహన్,ఆవులయ్య, పెండ్యాల తిరుపతయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, ముల్లంగి శ్రీధర్,జాజం వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, యర్రగూటి చెంచురెడ్డి,అడుసుమల్లి సిసింద్రి, శివారెడ్డి ,మహేంద్ర, బాలకృష్ణ, యలమంద,సాయి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

సైదాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త : కంద్ర హోమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడిన వ్యాఖ్యలపై దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మండల కేంద్రమైన సైదాపు రంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావు విగ్రహాల దగ్గర దళిత బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజనుల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు బొడ్డు ప్రసాద్, దళిత అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు మల్లారపు పెంచలయ్య, ఉపాధ్యక్షుడు కట్లా రమణయ్య, సుబ్బయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము
మాలకొండ, వలేటివారిపాలెం మండలం, నెల్లూరు జిల్లా.
ఆర్.సి.నెం.ఎ1/17/2024 తేది: 21-12-2024
టెండరు ప్రకటన
దేవస్థానములో ఐపి కెమెరాలు (హిక్విజిన్ కంపెనీ), యన్వీఆర్, హార్డ్ డిస్క్ మొదలైన వాటితో సిసి కెమెరాలు ఏర్పాటు చేయుటకు ఆసక్తి కలిగిన వారు దేవాలయ కార్యాలయం వద్ద టెండరు షెడ్యూలు కొనుగోలు చేసి తమ కొటేషన్లను దేవస్థాన కార్యాలయము నందు తేది.04-01-2025 ఉదయం గం.10.00ల లోపల సీల్డ్ కవర్లలో టెండరు బాక్సుయందు దాఖలు చేయవలెను.
ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి
సెల్: 94910 00732

పెన్నా డెల్టా ప్రాజెక్టు చైర్మన్, వైస్ చైర్మన్‌లు ఏకగ్రీవ ఎన్నిక

నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం : నగరంలోని హరినాథపురం సర్కిల్‌లో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా జెట్టి రాజగోపాల్‌రెడ్డి(గోపిరెడ్డి), వైస్ చైర్మన్‌గా బీద గిరిధర్‌లు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై అపార నమ్మకంతో పెన్నా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానంకు సదా రుణపడి ఉంటామన్నారు. పెన్నా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్‌గా నా ఎన్నిక సజావుగా సాగేందుకు పూర్తి స్థాయి తోడ్పా టు అందించిన జిల్లా మంత్రులకు, గౌరవ శాసనసభ్యులకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పెన్నా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్, అధికారులను సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తాను. పెన్నా డెల్టా పరిధిలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు , రైతు కళ్ళల్లో ఆనందం నింపేందుకు శక్తి వంచన లేకుండా శ్రమిస్తామని అన్నారు.

బోగోలు లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

బిట్రగుంట డిసెంబర్ 21 ప్రభాతవార్త: బోగోలు మండల వైసీపీ కార్యాలయం నందు శనివారం జరిగిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న కావలి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన కేకులు కట్ చేసి పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యాదవ్, ఎంపీపీ మేకల సుజాత, మండల పార్టీ నేతలు పాల్గొన్నారు.

జెసిబి తో డంపింగ్ తొలగింపు

బిట్రగుంట డిసెంబర్ 21 ప్రభాతవార్త : బోగోలు మేజర్ పంచాయతీ లోని చెంచులక్ష్మీ పురం రోడ్డు ప్రక్కన ఉన్న వేస్ట్ డంపింగ్ ను జెసిబి సహాయంతో శనివారం తరలించారు.ఈ కార్యక్రమం లో ఆర్డబ్ల్యూ ఏఈ శ్రీనివాసులు గారు, బోగోలుటిడిపి నేతలు చిలకపాటి వెంకటేశ్వర్లు , ప్రభాకర్, నాగరాజు, సుబహాని మరియు పంచాయతీ కార్యదర్శి జహీర్ పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

బిట్రగుంట డిసెంబర్ 21 ప్రభాతవార్త: బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా జాతీయ గణిత దినోత్సవంను గణిత విభాగ అధ్యాపకుల ఆధ్వర్యంలో మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహాయంతో జరిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ వాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటున్నామని, శ్రీనివాస రామానుజన్ భారతదేశపు గొప్ప గణిత మేధావులలో ఒకరు అని, అతను సంఖ్యల విశ్లేషణాత్మక సిద్ధాంతానికి గణనీయమైన కృషి చేశారని తెలిపారు. . ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి, హెచ్ అండ్ ఎస్ హెచ్ ఓ డి డాక్టర్ లక్ష్మీ, అధ్యాపకులు బీటెక్ మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకం

కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : బంగారయ్య-కమలమ్మల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమభావన ఫౌండేషన్ సహకారంతో వసతి గృహంలోని విద్యార్థులకు, గ్రామంలోని వృద్ధులకు 150కి పైగా దుప్పట్లు పంపిణీ చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పాటూరు ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం ట్రస్టు ఆధ్వర్యంలో ఫౌండేషన్ సహకారంతో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారయ్య-కమలమ్మలు ఇరువురు గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులే అని వారి మరణానంతరం వారి కుమారులు, మనవళ్లు ప్రత్యేకంగా ట్రస్టు ఏర్పాటు చేసి ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. వారి కుటుంబ సభ్యులు బండ్ల హరిప్రసాద్, బండ్ల మోహన్ చంద్ర, అట్ల చంద్రశేఖర్‌లు విదేశాల్లో ఉంటూ ఇటువంటి సేవా కార్యక్రమాలను విద్యాపరంగా విద్యార్థుల కొరకు చేపట్టడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను వారు నిరంతరం చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భీమతాటి వెంకటరమణయ్య, ఉపాధ్యాయులు డాక్టర్ ఆలీ, పీఆర్‌టీయూ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎన్. తిరుమలయ్య, ట్రస్టు సభ్యులు మోహన్‌చంద్ర, పాటూరు వసతి గృహ సంక్షేమాధికారి నాగరాజు తదితరులు ఉన్నారు.

మల్లి భయపడకు నేనున్నా

నెల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం : నారా లోకేష్ సేవా సమితి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త కంచి మల్లిఖార్జునరెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ వీడియో కాల్ చేసి మల్లిఖార్జునరెడ్డిని పరామర్శించారు. ఏం మల్లి ఎలా ఉన్నావ్, నీ ఆరోగ్యం ఎలా ఉందని మంత్రి నారాయణ స్వయంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మల్లి నేను నెల్లూరుకి రాగానే వచ్చి కలుస్తా.. నువ్వేం భయపడకని, మంత్రి నారాయణ ఆయనకు హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకి పార్టీ, నేను ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా నారాయణ కల్పించారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకన్న నాగార్జున రెడ్డి

వెంకటాచలం, డిసెంబర్ 21,ప్రభాతవార్త: తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న సర్వేపల్లి కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్,టీడీపీ మండల ఉపా ధ్యక్షులు చల్లా నాగార్జున రెడ్డి రూ.లక్ష రూపా యలు చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వమును తీసుకున్నారు.సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమొహన్ రెడ్డి సమక్షంలో సభ్యత్వమును తీసుకున్నాడు.

కండలేరులో 55.788 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు), డిసెంబరు21ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జళాశయంలో శనివారం ఉదయానికి 56.788 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 1100 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 250 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1350 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జళాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జళాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 595 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల చోప్పున మొత్తం 755 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

మాట్లాడుతున్న జిల్లా సహకార శాఖ అధికారి బి. గురప్పపెట్రోల్ బంక్ స్థల పరిశీలన

ఇనమడుగు(కోవూరు), డిసెంబరు 21 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఉన్న సొసైటీ స్థలంలో త్వరలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్ స్థలాన్ని శనివారం జిల్లా సహ కార శాఖ అధికారి బి. గురప్ప నిశితంగా పరిశీలిం చారు. ఈ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు ద్వారా సొసైటీ మరింత ఆర్థికా భివృద్ధిని పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ సీఈవో కొండూరు గోవర్ధన్‌రెడ్డి సొసైటీ పరిధిలోని రైతులు ఉన్నారు.

నీటి సంఘం అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత

ఉదయగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త : ఇటీవల జరిగిన నీటి సంఘం ఎన్నికలలో ఎన్నికైన కమిటీల నాయకులకు శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నేబోయిన చంచల బాబుయాదవ్, ఆత్మకూరు ఆర్డీఓ పావని, నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు నియామక పత్రాలు అందజేశారు. మండల పరిధిలోని గండిపాలెంలో ఉన్న పొన్నెబోయిన చెంచురామయ్య, జలాశయ్య నీటి సంఘం అధ్యక్షులు అడుసుమల్లి వెంకట సుబ్బయ్య, ఉపాధ్యక్షులు రమణారెడ్డిలకు ఈ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో నీటి సంఘం ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఏకగ్రీవాలు అయ్యేందుకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేసిన కృషి అమోఘమని అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నేతృత్వంలో చెంచు రామయ్య జలాశయంతో పాటు నియోజకవర్గంలోని అన్ని చెరువులు అభివృద్ధికి నోచుకుంటాయని ఆయన చెరువుల పట్ల వ్యవసాయ రంగం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొండబోయిన చెంచురామయ్య కృషి వల్ల ఈ ప్రాజెక్టు రూపాంతరం చెందిందని అందువల్ల ఈ ప్రాజెక్టుపై మక్కువతో తాను ఎన్నో సార్లు ప్రాజెక్టును సందర్శిస్తూ ఉంటానని అన్నారు. బాధ్యతలు చేపట్టి న నీటి సంఘం నాయకులు ప్రాజెక్టు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పాటుపడాలని ఆయకట్టు చివరి రైతుకు కూడా నీరు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువకు షట్టర్లకు ఇంకా అవసరమైన పనులకు అధికారులు అంచనాలు తయారు చేసి శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల తెలుగుదేశం కన్వీనర్ చింతనబోయిన బయన్న, నీటి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

పడుగుపాడు(కోవూరు) డిసెంబరు21 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు-3 సచివాలయం పరిధిలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తహసీల్దార్ నిర్మలానంద బాబా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న ఈ గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయా ప్రాంత రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా రైతుల

నిరుపేద కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకునే పార్టీ జనసేన పార్టీ

సంగం డిసెంబర్ 21 ప్రభాతవార్త జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆత్మకూరు నియోజకర్గం జనసేన పార్టీ ఇంచార్జి నలిశెట్టి శ్రీదర్ సూచనల మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఉపాధ్యాక్షులు,ఆత్మకూరు నియోజకవర్గ చిరంజీవి యువత అద్యక్షులు సంగం మండల సీనియర్ నాయకులు దాడి భాను కిరణ్ ఆద్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్నాయకులు చదలవాడ సురేష్కుమార్ (ఎన్ఆర్ఐ),సర్వేపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్నాయకులు నరదాసు రవి,తోకల శ్రీదర్,ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ కో ఆర్డినేటర్ పులి పాటి అనీల్కుమార్ సహకారంతో నిరుపేద కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకునే పార్టీ జనసేన పార్టీ అనే నినాదంతో శనివారం సంగం మండలంలోని దువ్వూరు గ్రామ పంచాయితీ లో మల్లిక దాయిద్ ,మల్లిక కృతమ్మ, తిరివీది చిన్న, తిరివీది కుమారి, నమాల సుబ్రహ్మణ్యం ,నర్మల సుధమ్మ, మల్లిక మస్తానమ్మ, మల్లిక చిరంజీవివయ్య, అనే 4 నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు ఆత్మకూరు నియోజకర్గం జనసేన పార్టీ ఇంచార్జి నలిశెట్టి శ్రీదర్, చదలవాడ హరీష్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో సంగం మండలం నాయకులు తిరుమలేష్, ఆనందరావు,హరి, కృష్ణమోహన్, నాయక్బాషా, యామల రాజా, భాను చంద్ర,చందు మహ్మద్బాషా, తాజుద్దీన్, రహీం,బుజ్జిబాబు, ఆత్మకూరు జనసేన పార్టీ టౌన్ నాయకులు గడ్డం వంశీకృష్ణ, జనసేన పార్టీ ఆత్మకూరు రూరల్ నాయకులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

సైదాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన సైదాపురంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సైదాపురంలో ఉన్న దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, నాయకులు గుంట మడుగు శ్రీని వాస్ రాజు, గోగినేని శివకుమార్ నాయుడు, సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ వెం దోటి శారదమ్మ, వెంకురెడ్డి అభిరాజ్, మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నెల్లూరురూరల్,డిసెంబర్ 21, ప్రభాతవార్త నెల్లూరు నగర నియోజకవర్గంలో నెల్లూరు సిటీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అత్యద్భుతంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సుమారు 2 వేల మంది కార్యకర్తల మధ్య భారీ కేక్ కటింగ్ చేశారు, బాణసంచా చప్పుళ్ళు జై జగన్, జై వైస్సార్సీపీ నినాదాలతో మారుమొగింది. ఈ సందర్భంగా మెగా రక్త దాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన 500 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు, నెల్లూరు రాంజీనగర్‌లోని ఆఫీస్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియతమ నేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు. నగర నియోజకవర్గ నలుమూలల నుంచి 2 వేల కు మందికి పైగా నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై.. బాణసంచా ధ్వనులతో జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ గారు హాజరై.. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రక్తదానం చేసిన యువతను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు, పోలుబోయిన అనీల్ కుమార్ యాదవ్ .. అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి మీద ప్రజలు చూపిస్తున్న అభిమానం చెరగనిదని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే మళ్లీ అధికారమని తిరిగి.. వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జననేత, ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై. జగన్మోహన్ రెడ్డికి ప్రజలపై ఉన్న అభిమానం తరగనిదని నిరూపించారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని. చంద్రబాబు నాయుడు ఆశలన్నీ వమ్ము చేసి ప్రజలను నిలువునా దగా చేశాడని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు తీసేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ప్రజల్లో కూడా మార్పు వస్తుందని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు సమాయత్తమవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు, హంజా హుస్సేని, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్‌రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు మంచి కంటి శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వర్ రెడ్డి, డివిజన్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్‌గా.. రాజగోపాల్‌రెడ్డి

కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : ప్రతిష్టాత్మకంగా జరిగిన పెన్నాడెల్టా ఆయకట్టు చైర్మన్‌గా సీనియర్ టీ డీపీ నాయకులు జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈమేరకు శనివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నివాసంలో రాజగోపాల్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వీపీఆర్ నివాసంలో కోవూరు టీడీపీ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. సర్పంచ్‌గా లేగుంటపాడు గ్రామాన్ని అభివృద్ధికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో జెట్టి రాజగోపాల్‌రెడ్డి ప్రశంసలు అందుకున్నారన్నారు. పడుగుపాడు సహకార సంఘం అధ్యక్షుడిగా ఆరు సంవత్సరాల పాటు రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసి కోవూరు ప్రాంత రైతుల్లో రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ని స్వార్థ ప్రజాసేవే తన లక్ష్యమంటూ ముందుకు సాగిన వ్యక్తి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి వేమిరెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి .. రాజగోపాల్‌రెడ్డిని కూడా శాలువాతో సత్కరించారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

నెల్లూరు రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కోలాహాలంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన నేతలు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా అందరి సమక్షంలో నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ కుమార్ రెడ్డితో కలిసి భారీ కేక్ కట్ చేశారు. కార్యకర్తలు, అభిమానుల కేరింతలు నినాదాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం దద్దరిల్లింది.

రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డ జగనన్న

కావలి, డిసెంబర్21 ప్రభాతవార్త వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో అభివృద్ధిచేసి చూపించారని, ఎన్నో సంక్షేమఅథకాలు ప్రవేశపెట్టారని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నివాసంవద్ద ఉన్న క్యాంప్ కార్యాలయంలో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీకేక్‌ను కేరింతలమధ్య ప్రతాప్‌రెడ్డి కట్‌చేశారు. జగనన్న చేసిన అభివృద్ధిని గుర్తుచేశారు. పేదలపెన్నిధిగా ఆయన ప్రజల ప్రశంశలు అందుకున్నారన్నారు. అనేక పథకాలు ప్రవేశపెట్టి అందరి అభిమానం చూరగొన్నారన్నారు. కోవిడ్ సమయంలో జగనన్న చేసిన సేవ భారతదేశంలోనే ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. కావలి ఎమ్మెల్యేగా తాను ఈ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని ప్రతాప్‌రెడ్డి వివరించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిపై విమర్శలు సంధించారు. అభివృద్ధి గోరంత ప్రచారం కొండంతగా ఉందని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అబద్ధాలుచెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. అయితే, ఇప్పుడు ప్రజలందరికి అప్పుడే ఈ పాలనభాగోతం అర్థమవుతుందన్నారు. వైసిపి నేతలు, అభిమానులు జై జగన్ జై ప్రతాప్‌రెడ్డిల నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో భారీగా వైసిపి నేతలు తరలివచ్చి పాల్గొన్నారు. వైసిపినేతలు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు.

యూరియాకి కొరతలేదు

ఇతర మండలాల రైతులు రావడం వల్లనే కొరత -అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరక్టర్ సుజాత

బుచ్చి డిసెంబర్ 21 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంకులో యూరియా పంపీణిని కోవూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరక్టర్ సుజాత పరిశీలించారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెంలోని గ్రోమోర్ సెంటర్‌ని, కొన్ని ఎరువుల దుకాణాలు ఆమె బుచ్చి ఏఒ సురేంద్రరెడ్డితో కలిసి పరిశీలించారు.అనంతరం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు యూరియాకి కొరత లేదని తెలిపారు.వవ్వేరు సొసైటీకి కోవూరు, సంగం,దగదర్తి,నెల్లూరు రూరల్ మండలాల నుండి కూడా రావడంతో కొంత ఇబ్బంది ఏర్పడిందని ఆమె చెప్పారు. శాస్త్రవేత్తలు చెప్పినట్లు రైతులు ఒక్క ఏకరాకి 3 యూరియా బస్తాలు వేయాల్సి ఉండగా 5 బస్తాలు వేసిస్తున్నారని ఆమె తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో పదివేల ఎకరాల్లో వరి పండిస్తున్నారని 2,250 టన్నులు (55 వేల బస్తాలు) యూరియా కావాల్సి ఉందని ఆమె తెలిపారు. ఇప్పటికే ప్రవేటు ,సొసైటీల ద్వారా 1993 టన్నులు యూరియా వచ్చిందని తెలిపారు.ఇతర మండలాలు రైతులు కూడా రావడంతో ఇంకా వెయ్యి టన్నులు యూరియా అవసరం ఉందని చెప్పారు. రైతులు తమకు కావాల్సిన యూరియా అంతే ఒకేసారి కావాలని తీసుకొని వెళ్లడం వల్ల కూడా యూరియా సరఫరాలో కొంత ఇబ్బంది కలుగుతుందని వివరించారు. సొసైటీలో ప్రస్తుతం బుచ్చిరెడ్డిపాళెం మండలం రైతులకే యూరియా ఇచ్చే విధంగా ఏఒ ద్వారా ప్రత్యేకంగా టోకన్లు ఇప్పించినట్లు తెలిపారు.ప్రవేటు షాపులలో యూరియా కావాలంటే దుక్కిపిండి కొనుగోలు చేయాలని చెబుతున్నారని రైతులు తెలపగా అలా లింకు పెట్టకూడదని అలా చేస్తే చర్య తీసుకుంటామని అన్నారు.కొంత మంది వ్యాపారస్తులు తమకు కంపెనీలు యూరియా లోడుకావాలంటే దుక్కిపిండి లేదా గుళికలుతీసు కోవాలని లింకు పెడుతున్నారని దాని వల్ల మేము కూడా ఇబ్బంది పడుతు న్నా మని వారు ఏడిఎ దృష్టికి తీసుకొని రాగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసు కొని వెళతామని అన్నారు. రైతులకు యూరియా పూర్తి స్థాయిలో అందే విధంగా చర్య తీసుకుంటున్నామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

నిర్ణీత వ్యవధిలోనే లేఔట్స్ కి అప్రూవల్ వచ్చేలా చర్యలు

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: నుడా పరిధిలో కొత్తగా వేయనున్న లేఔట్లకు నిర్ణీత వ్యవధిలోనే లేఔట్స్ కి అప్రూవల్ వచ్చేలా చర్యలు చేపట్టాలని,ఆదేశించారు.అవినీతి రహిత పాలన అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నుడా అధికారులను చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆదేశించారు. శనివారం నుడా ఆఫీసులోని తన ఛాంబర్‌లో ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులతో ఆయన చర్చించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నుడా పరిధిలో లేఔట్స్ డెవలప్ చేసి రెవెన్యూ పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు లేఔట్ యజమానులకు అతి తక్కువ సమయంలోపే అనుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్స్‌వేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ విషయంలో పంచాయతీ సెక్రటరీ అధికారులకు అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే ఔటర్‌రింగ్ రోడ్డు స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో తాను చైర్మన్ గా ఉన్న సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు కోసం ప్రతిపాదనలు సిద్ధంచేశామని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు.మంత్రి నారాయణ సహకారంతో ఔటర్ రింగ్ రోడ్డు అంశంలో సీరియస్‌గా దృష్టి సారించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛ నెల్లూరును సహకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక శ్రద్ధతో పార్కులను డెవలప్ చేస్తే వైసీపీ ప్రభుత్వం కనీసం వసతులు కూడా కల్పించలేక పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతులు లేక మూలన పడ్డ పార్కులకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా గ్రీనరీ ని పెంపొందిస్థామని అయన అన్నారు. ఎంఐజి లేవుట్స్ స్థితిగతులను అధికారులను అడిగిఆయన తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో నుడా కు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

అడ్రస్‌లేని మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

వలేటివారిపాలెం డిశంబరు 21, ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి వైసీ పీ అధి నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మది నవేడుకలు శనివారం మండలంలోఅడ్రస్ లేవు మండలంలో దాదాపు స్థానిక సంస్థల్లో అన్ని పదవుల్లో వైసీపీ నేతలేఉన్నారు.నియోజకవర్గ స్థాయిలో వైసీపీలో ముగ్గురు ప్రముఖులూ ఉన్నారు.అయినా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించకపోవడాన్ని పలువురు వైసీపీ శ్రేణులు ఆక్షేపిస్తున్నారు. వైసీపీ అధి ష్ఠానం ముఖ్యమంత్రి 52వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చాలని సూ చించినప్పటికిని మండలంలో పట్టించుకున్న దాఖలాలు లేవు.ఈ విషయమై పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ తమకు తగిన సమా చారం ఇచ్చిన నాథుడే లేరని పేర్కొన్నారు.దీంతో మండలలోని గ్రామాల్లో సైతం ఈ ఊసే లేదు.కనీసం ఆయన చిత్రపటానికి దండ వేసిన నాథుడు కూడా లేక పోవడంతో మండల వైసీపీ కార్యాలయం బోసి పోయింది.ఏటా ఈ వేడుకలను గ్రామాల్లో నూ, మండలంలోనూ ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ.అయితే ఈ ఏడాది ఎవరూ పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్‌యాదవ్ నాయకత్వలోపమే ఇందుకు కారణంగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.అన్ని సామాజిక వర్గాల నాయకులును,కార్యకర్తలను కలుపుకొనిపోవడంలో నెలకొన్నవైఖరే వైసీపీ అపజయాలకు కారణమని పలువురు వైసీపీ అభిమానులుఆరోపిస్తు న్నారు .ఇందులోబాగంగానే జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.జనంలో జగన్ హవా ఉన్నప్పటికిని నాయకత్వ లోపముతో ఆపార్టీ కేడర్ నిరుత్సాహంలో కొట్టు మిట్టాడుతుంది.ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకొని పార్టీబలోపేతానికి కృషి చేయాలని వైసీపీ అభిమానులు సూచిస్తున్నారు.

డి మార్ట్ లో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసిన

జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ , హెల్త్ ఆఫీసర్

నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 21,ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని వాణిజ్య వ్యాపార సంస్థడి మార్ట్‌లో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీ లించేందుకు జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు,నెల్లూరు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య లు సంయుక్తంగా శనివారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. మాట్లాడుతూ వినియోగదారుల ఫిర్యాదు మేరకు డీ మార్ట్‌లో ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేస్తున్నామని, అందులో భాగంగా ఎక్స్పైరీ డేట్ ఉన్నప్పటికీ లయన్ డేట్స్ ప్యాకెట్లు నాణ్యత కోల్పోయి వినియోగించడానికి పనికిరానివిగా ప్రాథమికంగా తేల్చామని తెలిపారు. ప్యాకెట్లను తమతో తీసుకెళ్లి ల్యాబ్ ల ద్వారా పరీక్షలు నిర్వహించి తదుపరిచర్యలు తీసుకోనున్నామని వారు స్పష్టంచేశారు. అదేవిధంగా బ్రెడ్ ప్యాకెట్స్ ఎక్స్పైరీ డేట్ రేపటికి ఉండగా ఈరోజు కూడా వినియోగదారులకు అందుబాటులో ప్రదర్శించడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నామని వారు తెలిపారు. పూర్తిస్థాయి నివేదిక అందుకున్న తర్వాత తగిన నోటీసులు జారీచేసి సంస్థపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వరరావు ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్‌చైతన్యలుతెలిపారు.శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహారావు,సచివాలయశానిటేషన్‌కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.



రాజగోపాల్‌రెడ్డికి ఘన సన్మానం

కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : పెన్నా డెల్టా ఆయకట్టు సంఘం చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన జెట్టి రాజగోపాల్‌రెడ్డిని పడుగుపాడు సహకార సొసైటీ సీఈవో కొండూరు గోవర్ధన్‌రెడ్డి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో రాజగోపాల్‌రెడ్డి మరింత ఉన్నత పదవులు పొందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షిచారు. పడుగుపాడు సహకార సంఘం అధ్యక్షుడిగా ఆరు సంవత్సరాల పాటు రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసి కోవూరు ప్రాంత రైతుల్లో రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ చైర్మన్ పదవికి రాజగోపాల్‌రెడ్డి తప్పనిసరిగా వన్నె తెచ్చి రైతుల హృదయాల్లో నిలిచిపోతారని ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడి ఆకాంక్షించారు.

పెన్నా డెల్టా చైర్మన్‌గా జెట్టి రాజగోపాల్‌రెడ్డి ఏకగ్రీవం

కోవూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త : ఇరిగేషన్ శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారంజరిగిన పెన్నా ఆయకట్టు చైర్మన్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఈ పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్‌గా జెట్టి రాజగోపాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్గఆ బీద గిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న వీరికి ఎన్నికల అధికారి మైక్రో ప్రాజెక్టు అధికారి ఎం. శ్రీనివాసులు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, టీడీపీ సీనియర్ నాయకులు గిరిధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సాయి మహా విద్యాలయంలో ఘనంగా మ్యాథ్స్ ఎగ్జిబిషన్

నెల్లూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త-విద్య స్థానిక వెదయపాలెం సెంటర్లోని సాయి మహా విద్యాలయంలో ఘనంగా మ్యాథ్స్ ఎక్సిబిషన్ నిర్వహించారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త అయినటువంటి శ్రీనివాస రామానుజం జయంతి పురస్కరించుకొని, మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు పిల్లలకు మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఈ ఓ ఆర్ పాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో మ్యాథమెటిక్స్ చక్కగా ఉన్న విద్యార్థిని గొప్ప బంగారు భవిష్యత్తు ఉంటుంది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ నారాయణ మాట్లాడుతూ పాఠశాలలో కాకుండా ఐఐటి మ్యాథ్స్ కూడా బోధిస్తున్నట్లు ప్రతి తరగతిలో మ్యాథ్స్‌కు సంబంధించి ప్రాజెక్టు వర్క్, క్విజ్, సెమినార్ వంటివి నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ మ్యాథ్స్ ఎగ్జిబిషన్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నారాయణ చేతుల మీదగా ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

2025 మార్చిలో జరిగే ఇంటర్ పరీక్షలకు సిద్ధం కండి

- జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశంలో

ఇంటర్ బోర్డు ఆర్ఐఓడాక్టర్ ఏ. శ్రీనివాసులు

నెల్లూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త-విద్య 2025 వ